క్లుప్తంగా

కార్గిల్ దివస్ ర్యాలీ

ఖమ్మం రూరల్: దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన అమరవీరులకు నివాళులర్పిస్తూ బుధవారం దరిపల్లి అనంతరాములు గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చెందిన దరిపల్లి డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా దేశానికి అవసరమయ్యే జవాన్లను తయారు చేసేలా శిక్షణ ఇవ్వడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దరిపల్లి ప్రవీణ్, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, డిఫెన్స్ అకాడమీ శిక్షకులు ప్రవీణ్, కళాశాల సిబ్బంది తాజుద్దీన్, రవిచంద్ర, ప్రభాకర్, లాలు, ప్రసన్న, రమేష్, అనిల్, అస్మత్, భరత్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన 43వ డివిజన్ కమిటీ ఎన్నిక

ఖమ్మం మామిళ్లగూడెం: జనసేన పార్టీని ఖమ్మం నియోజకవర్గంలో సంస్థాగతంగా నిర్మాణం చేసే క్రమంలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ 43వ డివిజన్ కమిటీని నియమించినట్లు ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ మిరియాల రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా దీపక్, జాను, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అభిలాశ్, ఉపేందర్, సింధు, కార్యదర్శులుగా క్రాంతి, కల్యాణ్, ప్రణయ్, జ్యోతి, శివ, సభ్యులుగా శ్రీనివాస్, గోపికృష్ణ, ఉదయ్, రవి, బి.శ్రీనివాస్, రజనీకాంత్, గోపి, లక్ష్మణ్, రాజా, ఉమామహేశ్వర, మీరా, ప్రియాంక, క్రాంతిలు నియమితులైనట్లు ఆయన తెలిపారు.

యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

నేలకొండపల్లి: కోదాడ–కురవి జాతీయ రహదారి నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పవర్ మెక్ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు సూచించారు. సంస్థ ఎండీ.కిషోర్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత పైనంపల్లి టోల్‌ప్లాజా నిర్మాణం వద్ద మొక్కలు నాటి.. సంస్థ కార్యాలయంలో రక్తదాన శిబిరం, అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారులు పచ్చటి వాతావరణంలో ఉండేలా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శశికుమార్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలి



మాట్లాడుతున్న బందెల వెంకయ్య

తిరుమలాయపాలెం: వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టాలు చేసి కార్మికులను కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మణిపూర్ అల్లర్లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు శివలింగం నాయకులు యాదగిరి, సూరమ్మ, వెంకన్న, రాయిండ్ల చిరంజీవి, అప్పారావు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

‘సీజనల్’పై అవగాహన కలిగి ఉండాలి

నేలకొండపల్లి: సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని ఉండాలని నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్ పేర్కొన్నారు. మండలంలోని నాచేపల్లిలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యాన బుధవారం కళాప్రదర్శనల ద్వారా ఆటపాటలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల గురించి వివరించి, పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కోటేశ్వరరావు, సుధాకర్, కొమ్ము రమేష్, బానోత్ రవి, మాచర్ల కృష్ణ, లక్ష్మణ్, మునగాల వెంకటరత్నం, అజయ్, భద్రయ్య, ముత్తయ్య, జాన్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	ఓపెన్‌హైమర్
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	హత్య
శ్రీనివాస	హిండింబ

– ఖమ్మంగాంధీచౌక్

వదలని వాన..

- పొంగిన చెరువులు, వాగులు, వంకలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు
- స్తంభించిన జనజీవనం

వరదకాల్వకు గండి..



రఘునాథపాలెం: గండిని పూడ్చుతున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్ల గ్రామంలోని చెరువులోకి వచ్చే వరద కాల్వ చింతగుర్తి అడ్డ రోడ్డు వద్ద మొరికి గండి పడింది. ఈ వరద కాల్వే చెరువుకు ఆయువుపట్టు కావడంతో బుధవారం సర్పంచ్ ధారాశ్యాం సహకారంతో పంచాయతీ సిబ్బంది, రైతులు కలిసి గండిని పూడ్చివేశారు.

మోటాపురాన్ని చుట్టుముట్టిన వరద..



అంజయ్య ఇంట్లోకి చేరిన వరద

నేలకొండపల్లి: మోటాపురంలోని ఎస్సీ కాలనీని వరద నీరు చుట్టుముట్టింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో నిత్యావసర సరుకులతో పాటు వస్త్రాలు, ఇతర సామన్లు తడిచి రాత్రంతా జాగారం చేశారు. ప్రభుత్వం కాలనీ బాధితులకు ఆర్థిక సాయం అందించాలని, నీటి మళ్లింపు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు.

మున్నేరును పరిశీలించిన సీపీఎం బృందం..



ఖమ్మంమయూరిసెంటర్: మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని మున్నేరును బుధవారం సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ.. మున్నేరుపై కేసీఆర్ ప్రకటించిన నూతన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని, లోతట్టు ప్రాంతాలవారిని పునరావాస కేంద్రాలకు తరలించి భోజనాలు, నిత్యావసర వస్తువులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాసరావు, త్రీటౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, త్రీటౌన్ కార్యదర్శి వర్గ సభ్యుడు షేక్ హిమాం, శాఖ కార్యదర్శి సిద్దల రాజు, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి..



మున్నేరు ప్రాంతాన్ని సందర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం సహకారనగర్: మున్నేరు పరివాహక ప్రాంతాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యాన సందర్శించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్ మాట్లాడుతూ.. మున్నేరుకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యాన పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులను ముదస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మలీదు వెంకటేశ్వర్లు, సైదులు, నారాయణరావు, నాగేశ్వరావు, నల్లమల సత్యంబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాగులను పరిశీలించిన నాయకులు..



కూసుమంచి: పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి: మండలంలో భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న వాగులను తహసీల్దార్ శకుంతల, సీఐ కంది జితేందర్‌రెడ్డి, ఎస్సై రమేష్‌కుమార్ పరిశీలించారు. వాగుల ఉధృతికి ప్రమాదాలు జరగకుండా పోలీసుల పహరా ఏర్పాటు చేసి ప్రజలకు అప్రమత్తం చేసి పలు సూచనలు చేశారు.

పొంగిన బుగ్గవాగు..



రాకపోకలకు అడ్డుగా ఉంచిన ట్రాక్టర్

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లి–వీఆర్‌బంజర గ్రామాల మధ్య ఉన్న హైలెవల్ వంతెనపై నుంచి బుగ్గవాగు పొంగిపొర్లడంతో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రమణ, ఎస్సై ఎం.రవి ఆధ్వర్యాన రెండు ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుపెట్టి బుధవారం సాయంత్రం నుంచి రాకపోకలు నిలిపివేశారు. అలాగే మండలంలోని రాంక్యాతండా–పుఠానితండా మధ్యలో ఉన్న ముక్కుడు కుంట అలుగు పారడంతో ట్రాక్టర్లు అడ్డు పెట్టించారు.

వరద మళ్లింపు చర్యలు..



నేలకొండపల్లి: వరద నీటి మళ్లింపు పనులు చేయిస్తున్న కార్యదర్శి దేవేందర్

నేలకొండపల్లి: మండలంలోని చెరువులను ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు పరిశీలించారు. ఆరెగూడెంలో చెరువుకు మట్టి కుంగటంతో వెంటనే జేసీబీతో యుద్ధప్రాతిపదికన పనులు చేయించారు. నేలకొండపల్లిలో 5వ వార్డులో ఇళ్ల మధ్య నీరు చేరడంతో సర్పంచ్ రాయపూడి నవీన్, కార్యదర్శి దేవేందర్ జేసీబీతో నీటి మళ్లింపు కార్యక్రమం చేపట్టారు.

పోలీసుల పర్యవేక్షణ..



తిరుమలాయపాలెం: హస్నాబాద్ ముత్యాలమ్మ కుంట వద్ద పర్యవేక్షిస్తున్న అధికారులు

తిరుమలాయపాలెం: మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో ఎస్‌ఐ వరాల శ్రీనివాస్ ఆధ్వర్యాన పోలీసులు హస్నాబాద్ ముత్యాలమ్మకుంట వద్ద ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నారు. చెరువుల పరిస్థితి వరదలపై ఇరిగేషన్ డీఈ బాణాల రమేష్‌రెడ్డి, ఏఈ రామకృష్ణ పలు చెరువులను పరిశీలించారు.

లోతట్టు ప్రాంతాల్లోకి వరద..

ఖమ్మంమయూరిసెంటర్: మూడు రోజులుగా నగరాన్ని వీడడం లేదు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయాన మున్నేరు 19 అడుగులకు చేరడంతో కాల్వొడ్డు సమీపంలోని మోతీనగర్, వెంకటేశ్వరనగర్ ప్రాంతాల్లోని లోతట్టులో నివాసం ఉంటే వారిని నయాబజార్ పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. కాగా, బుధవారం ఉదయం వరద 16 అడుగులకు తగ్గడంతో తిరిగి తమ ఇళ్లకు వెళ్లారు. మంగళవారం రాత్రి మున్నేరు బ్రిడ్జిపై నిలిపివేసిన రాకపోకలను బుధవారం మధ్యాహ్నం నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలకు అనుమతులు ఇచ్చారు. కేఎంసీ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో కూడిన బృందాలు మున్నేరు వద్ద నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మున్నేరు వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. 16వ డివిజన్‌లో మున్నేరు పరివాహక ప్రాంతంలో స్థానిక నివాసులను అప్రమత్తం చేశారు. 60వ డివిజన్ రామన్నపేట, దానవాయిగూడెం ప్రాంతాల్లో లోతట్టులో ఉన్న ఇళ్లల్లోకి నీరు చేరుతుంది. 33, 49 డివిజన్‌లలో వర్షంతో చెట్లు కూలగా.. డీఆర్‌ఎఫ్ సిబ్బంది వాటిని తొలగించారు. మున్నేరుకు వరద తగ్గినా నయాబజార్ పునరావస కేంద్రంను కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



రామన్నపేటలో లోతట్టు ప్రాంతానికి చేరిన వరద నీరు


ఎడతెరిపిలేని వర్షం..

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల రహదారులపై వరద నీరు అలుగు పారుతుండడంతో రాకపోకలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు రోడ్డుకు ఇరువైపులా పంచాయతీ ట్రాక్టర్లను అడ్డుగా ఉంచారు. ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేస్తున్నారు. పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పలు చోట్ల వరద నీటిలో చేపల వేట జోరుగా సాగింది.

– సాక్షి నెట్‌వర్క్



నేలకొండపల్లి: నీట మునిగిన పంట పొలాలు



తిరుమలాయపాలెం: పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు



నేలకొండపల్లి: నాచేపల్లి వాగుపై నుంచి సాగుతున్న చేపల వేట



రఘునాథపాలెం: రోడ్డుపై పారుతున్న ముక్కుడుకుంట వరద నీరు



కాల్వొడ్డులో మున్నేరుకు వెళ్లే దారిలో పోలీస్ పికెటింగ్



మున్నేరులో పసుపు, కుంకుమ వేసి పూజ చేస్తున్న మహిళ

‘డబుల్’ నిర్మాణాల్లో అవకతవకలు



ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

నేలకొండపల్లి/కూసుమంచి: తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆరోపించారు. మండలంలోని రాజేశ్వరపురం వరద ముంపుకు గురైన ఇళ్లను బుధవారం పరిశీలించగా.. లబ్ధిదారులు వారి ఇబ్బందులను వివరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అప్పగించారని ఆరోపిస్తూ.. కనీస సౌకర్యాలు కల్పించకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్‌గౌడ్, వున్నం రాజశేఖర్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, యడవల్లి హుస్సేన్‌గౌడ్, పుసులూరి శారద తదితరులు పాల్గొన్నారు.

జీపీ వర్కర్లకు సంఘీభావం

తిరుమలాయపాలెం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఐటీయూ మండల కార్యదర్శి వీరన్న నాయకులు పాషా, రవి, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, మల్సూర్, బషీర్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి..

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినా.. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వడం లేదని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాల కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. సెలవులు ఇవ్వని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అప్రమత్తత అవసరం



అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై కోడేత్రాచు

నేలకొండపల్లి: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమతంగా ఉండాల్సిన అవసరం ఉందని నేలకొండపల్లి ఏఎస్సై కోట కోడేత్రాచు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేర రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామాల్లో అపరిచితులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మి, సీతారాములు, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు త్వరలోనే హెల్త్‌కార్డులు



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంమయూరిసెంటర్: ఆటోడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ టి.దయాకర్‌రెడ్డి తెలిపారు. ఖమ్మంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ నగర అధ్యక్షుడు నరాల నరేష్‌మోహన్ నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన ఆటోడ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైవర్లకు అండగా నిలిచేందుకు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యాన నూతన కార్యవర్గం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, కిమ్స్ ఆస్పత్రి తరఫున 50 శాతం రాయితీతో కూడిన హెల్త్‌కార్డులు ఇస్తామని చెప్పారు. కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ యాదవ్, పల్లెబోయిన చంద్రయ్యయాదవ్, నాయకులు బాణాల లక్ష్మణ్, సీహెచ్.విప్లవ్‌కుమార్, జంగిపల్లి ప్రసాద్, బొల్లిని నాగరాజుయాదవ్, ఎస్.కే.సత్తార్, బొడ్డు సైదులు, వీరయ్యగౌడ్, బాబు, ప్రసాద్, నర్సింహారావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నగదు అందిస్తున్న హెడ్ కానిస్టేబుల్,గ్రూపు సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిమ్మపుడి గామానికి చెందిన కాంపాటి జ్యోష్ణవికి జాంబవ వారసులం గ్రూపు సభ్యులు ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. సోషల్ మీడియా ద్వారా ఆపరేషన్‌కు నగదు కావాలన్నా అభ్యర్థన మేరకు గ్రూపు సభ్యులు తలాకొంత వేసుకొని రూ.22,500ల నగదును హెడ్ కానిస్టేబల్ కిన్నెర వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బుధవారం జ్యోష్ణవి తండ్రి పుల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు పేరేల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్‌కృష్ణ, అంబేద్కర్, శాంతయ్య, మహేష్, రవీంద్ర, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు..

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన ఎల్.కృష్ణ అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఈమేరకు కృష్ణ మృతదేహాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు కుటుంబసభ్యులకు అందజేశారు.

సీజాక్ అధ్యక్షుడికి సన్మానం



మధును సన్మానిస్తున్న కార్పొరేటర్, పాస్టర్లు

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ జేఏసీ (సీజేఏసీ) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన బి.మధును బుధవారం ఖమ్మంలోని ప్రసన్న వరల్డ్ ఇంజలిమ్ మినిస్ట్రీస్‌లో పాస్టర్లు ఘనంగా సన్మానించారు. సీజాక్ జాతీయ అధ్యక్షుడు బిషప్ రెవ జాషువా మధుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మివెంకన్న, ఖమ్మం పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల సత్యం, అధ్యక్షుడు ఎస్.సాముయేలు, కె.యోసేపు, జి.వేణు మోజెస్, పి.జకర్యా, సీహెచ్.డానియేల్, జోసెఫ్ రామారావు, రాధక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం



వివరాలు తెలుసుకుంటున్న వెంకటేశ్వరరావు

తిరుమలాయపాలెం: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పాలేరు బీఎస్పీ ఇన్‌చార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావుయాదవ్ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల పట్ల ఆరా తీశారు. ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రిగా ప్రకటించినప్పటికీ వైద్య సేవలకు అనుగుణంగా డాక్టర్లు, నర్సుల పోస్టులను రిక్రూట్ చేయలేదని అన్నారు. పది మంది డాక్టర్లు ఉండాల్సిన ఆసుపత్రిలో కేవలం ముగ్గురు డాక్టర్లు మాత్రమే ఉన్నారని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకముందే పాలకులు కళ్లు తెరిపి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో వైద్యసేవలపై కలెక్టర్, వైద్యాధికారిని కలిసి వివరిస్తామని అన్నారు.

ఘనంగా ఛత్రపతి సాహూ మహరాజ్ జయంతి



నివాళులర్పిస్తున్న చైర్మన్ కే.వీ.కృష్ణారావు

ఖమ్మం మామిళ్లగూడెం: రిజర్వేషన్ పితామహుడు ఛత్రపతి సాహూ మహరాజ్ జయంతి వేడుకలు బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యాన ఆ సంఘ కార్యాయలంలో ఘనంగా జరుపుకున్నారు. ఛత్రపతి సాహూ మహరాజ్ చిత్రపటానికి ఆ సంఘ చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. జూలై 26న రిజర్వేషన్ డేగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కోకన్వీనర్ వెంకటరమణ యాదవ్, మస్తాన్, దాసరి శ్రీనివాస్, గొట్టిముక్కల శ్రీనివాస్, లక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసన



ఖమ్మంఅర్బన్: నిరసన తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహాసేన నాయకులు, కార్యకర్తలు



ఖమ్మంగాంధీచౌక్: ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఖమ్మంగాంధీచౌక్/ ఖమ్మంఅర్బన్: మణిపూర్‌లో మారణహోమాన్ని వెంటనే ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి ఆ ప్రాంత మహిళలె, క్రైస్తవులకు భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం నగరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మందా సంజీవరావు ఆధ్వర్యాన నాయకులు శాంతియుత ర్యాలీ తీశారు. మయూరిసెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు అల్లర్లకు సంబంధించిన నిందితులను శిక్షించి, మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షుడు పసలపూడి రమేష్‌తో పాటు అధ్యక్షులు జోసెఫ్‌నాయక్, అంగడాల అనిల్‌కుమార్, ఎస్‌కే.ఇసాక్, మారుపాక పృథ్వి, వడకాల ప్రవీణ్, వెగ్గలం ఇమ్మానుయేలు, కొప్పుల రామారావు, నాయకులు సామ్యూల్, విజయరావు, నాగేశ్వరరావు, ప్రభాకర్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మణిపూర్ ఘటనలపై బుధవారం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యాన ఖమ్మం నగరంలో క్రైస్తవులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నగరంలోని సెయింట్ మేరీస్ స్కూల్ నుంచి చర్చి కాంపౌండ్, కమాన్ బజార్, పాత బస్టాండ్, జెడ్పీసెంటర్ వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ పి.జకర్య హనుమంతరావు, సంస్థ అధ్యక్షుడు ఎస్.విజయరాజ్, ఉపాధ్యక్షులు బి.సురేష్‌కుమార్, కార్యదర్శి ఎస్.ఇర్మియాజాన్, సహాయ కార్యదర్శి జి.జసెఫ్, యోహాన్, అంద్రూస్, క్రిస్టాఫర్, రమేష్ పాల్సన్, క్రైస్తవులు పాల్గొన్నారు.